బోథ్ ఎమ్మెల్యే పూజలు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ, మే 13 : ఇచ్చోడ మండలం సిరిచెల్మ గ్రామంలోని మల్లికార్జున స్వామిని సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలువాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో మార్కెట్ బంద్

ఎదులాపురం, మే 13 : పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ అయ్యేల ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా సోమవారం వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించింది. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలోని దుకాణాదారులు సోమవారం తమ దుకాణాలను మూ సి వేశారు. వర్కర్లకు సెలవు ఇచ్చారు. దీంతో ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధాన మార్కెట్ మొత్తం బోసిపోయినట్లు కనిపించింది. ప్రజ లు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

హోటల్‌లో ఓటర్ స్లిప్పులు

బోథ్, మే 13 : సొనాల గ్రామంలో ఓటర్లకు పంచాల్సిన స్లిప్పులు ఆదివారం ఓ హోటల్‌లో ప్రత్యక్షమయ్యాయి. పోలింగ్ కేంద్రాలు 222, 223, 225కు సంబంధించిన స్లిప్పులను ఓటర్లకు పంపిణీ చేయకుండా అక్కడ పడేసినట్లుగా తెలిసింది. ఆయా పోలింగ్ కేంద్రాలకు చెందిన ఓటర్లు స్లిప్పులు లేక ఓటు వేసేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. ప్రతీ బీఎల్‌వో ఇంటింటికీ తిరిగి స్లిప్పులు పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఇక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా స్పష్టమవుతున్నది.

విద్యుత్ సరఫరాకు చర్యలు

నిర్మల్ టౌన్, మే 13 : నిర్మల్ సర్కిల్ పరిధిలో ఆదివారం రాత్రి ఈదురు గాలుల వర్షానికి 33 కేవీ ఫీడర్‌లో 3 బ్రేక్‌డౌన్, 11 కేవీ ఫీడర్ పరిధిలో 6 బ్రేక్‌డౌన్లు కాగా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని ఆ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల కోసం యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి రాయపర్తి, వర్ధన్నపేట సబ్ స్టేషన్లకు వెళ్లి, విద్యుత్ సరఫరానుప రేవేక్షించిట్లు తెలిపారు. అనంతరం 132/ 33 కేవీ పెద్దనాగారం, 132/33 కేవీ ఘనపూర్ సబ్ స్టేషన్లకు వెళ్లి లోడ్, విద్యుత్ సరఫరా మానిటరింగ్ స్థితిగతులను తెలుసుకొని, అక్కడ ఉన్న సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253

NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పోలింగ్ ప్రశాంతం

జైనథ్ : దీపాయిగూడలో ఓటువేసి బయటకు వస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

నిర్మల్ టౌన్ : ఓటు వేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

ఉట్నూర్ రూరల్ : ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

నిర్మల్ టౌన్: మామడలోని దిమ్మదుర్తిలో ఓటు వేసిన జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్ రెడ్డి

ఖానాపూర్ టౌన్ : ఓటు వేసిన అనంతరం సిరా గుర్తు చూపుతున్న జాన్సన్ నాయక్



బోథ్ : ఘన్‌పూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎంపీ సోయం బాపురావ్

ఎదులాపురం, మే 13 : ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాగింది. సమస్యాత్మక కేంద్రాల్లో సాయంత్రం 4 గంటల వరకే జరిగింది. యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం.., శాంతి నగర్‌లోని పూత్తిబొల్లి షాదీఖాన పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్.., ప్రముఖ వైద్యురాలు విజయలక్ష్మి నవజాత శిశువుతో కలిసి.., శ్రీరాంకాలనీకి చెందిన వృద్ధ దంపతులు శంకరయ్య(98), సుశీల(85).., పట్టణంలోని డిగ్రీ కళాశాలలో బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన కుటుంబ సభ్యులతో.., కొలం ఆశ్రమ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి.., అలాగే రామ్‌నగర్, పిట్టలవాడ, వడ్డెర కాలనీలోని ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బోథ్ మండలంలో..

బోథ్, మే 13 : బోథ్ మండల పరిధిలో ఉదయం, సాయంత్రం వేళల్లో ఓటర్లు కేంద్రాలకు వచ్చిన తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం ఎండ వేడిమి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద నిర్మానుష్య వాతావరణం నెలకొన్నది. బోథ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం సెల్ఫీలు తీసుకోవడానికి పోటీ పడ్డారు. ఘన్‌పూర్ పోలింగ్ కేంద్రంలో ఎంపీ సోయం బాపురావ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ సరళిని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ బీజేపీ అభ్యర్థి గొడం నగేశ్, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ బోథ్‌తో పాటు పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ సంధ్యారాణి వారి గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బోథ్ సీఐ రమేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాము బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో..

ఉట్నూర్, మే 13 : ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్, కడెం, ఖానాపూర్, దస్తూరాబాద్, పెంబి, సిరికొండ, జన్నారం, ఇంద్రవెల్లి మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీటి వసతులను ఏర్పాటు చేశారు. ఏజెన్సీలోని రహదారులు సరిగా లేని వంకతుమ్మ, నర్సాపూర్-బీ గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల గిరిజనులు ఓట్ల కోసం కాలినడకన, ట్రాక్టర్ల ద్వారా సమీప పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ ఆధ్వర్యంలో బందోబస్తూ నిర్వహించారు.

ఉట్నూర్ రూరల్, మే 13 : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తన సొంత గ్రామం ఘన్‌పూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ కుటుంబ సమేతంగా ఓటు వేశారు. శ్యాంపూర్ పోలింగ్ బూత్‌లో వర్షపు నీరు నిలిచి ఓటర్లకు ఇబ్బంది మారింది.

నార్నూర్‌లో..

నార్నూర్, మే 13 : నార్నూర్, గాదిగూడ మండలాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించారు. నార్నూర్ సీఐ రహీంపాషా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించారు. భీంపూర్ పోలింగ్ కేంద్రంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్.., ఉట్నూర్ జడ్పీటీసీ రాథోడ్ చారులత.., ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్.., మాన్కాపూర్ పోలింగ్ కేంద్రంలో డీఆర్డీవో రాథోడ్ రాజేశ్వర్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, మే 13 : ఇంద్రవెల్లి మండలంలో పోలీసులు ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహించారు. ఎస్ఐ సునీల్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సెక్టార్ అధికారులు శ్రావణ్‌కుమార్, ధన్‌రాజ్, స్వామి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎన్నికల జిల్లా అధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, గిర్దవార్ మెస్రం లక్ష్మణ్ సందర్శించి, పోలింగ్ వివరాలు తెలుసుకున్నారు.

జైనథ్ మండలంలో 80 శాతం..

జైనథ్, మే 13 : జైనథ్ మండలంలోని 55 పోలింగ్ కేంద్రాల్లో 80 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ శ్యాంసుందర్ పేర్కొన్నారు. రూరల్ సీఐ సాయినాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జైనథ్, పిప్పల్‌గా



భైంసా : సిరా గుర్తు చూపుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



ఎదులాపురం : కేఆర్కేకాలనీలో క్యూలో ఉన్న ఓటర్లు

వ్ పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వృద్ధులు వీల్‌చైర్‌పై వచ్చి, తమ ఓటును వేశారు. దీపాయిగూడలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న.., కూర గ్రామంలో ఎంపీపీ ఎం గోవర్ధన్ దంపతులు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిరాల, పెండల్‌వాడ, లక్ష్మీపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి పరిశీలించారు.

బజార్‌హత్నూర్‌లో 76 శాతం..

బజార్‌హత్నూర్, మే 13 : బజార్‌హత్నూర్ మండలంలో 76 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అక్కడక్కడా సాంకేతిక లోపం వల్ల కొద్దిపాటి ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జాతర్ల గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

ఓటు వేయబోమని భీష్మించిన మాన్కపూర్..

మండలంలోని మారుమూల మాన్కాపూర్ గ్రామస్తులు ఓటు హక్కును వినియోగించుకోబోమని ఉదయం భీష్మించుకొని కూర్చున్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతీసారి నాయకులు ఓట్ల కోసం వస్తున్నారే తప్ప, తమ కష్టాలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి సరైన రోడ్డు లేక తిప్పలుపడుతున్నామని, రోడ్డు వసతి కల్పిస్తేనే ఓట్లు వేస్తామన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగుకు ఒక్కరు కూడా వెళ్లకపోవడంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ శంకర్, అక్కడికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. ఐటీడీఏ పీవో దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. దీంతో గ్రామస్తులు ఓటు వేసేందుకు సిద్ధమయ్యారు. అలాగే పాతదేగామకు చెందిన 100 కుటుంబాలు తమను దేగామ ప్రాజెక్టు కింద ముంపు బాధితులుగా గుర్తించలేదని, తమకు న్యాయం జరిగేదాకా ఓటు వేయబోమని స్థానిక హనుమాన్ ఆలయం ఎదుట బైఠాయించారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు దేగామ వైపు వచ్చిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, వారితో మాట్లాడి ప్రభుత్వం

కుభీర్ : నిగ్వలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్ కొమ్రెవార్ దంపతులు

కుంటాల : అందకూర్‌లో బీఆర్ఎస్ ముథోల్ సమన్వయ కమిటీ సభ్యురాలు రమాదేవి

దృష్టికి తీసుకెళ్లి బాధితుల తరపున పోరాడుతానని హామీ ఇచ్చారు. దీంతో వారు ఓటు వేసేందుకు వెళ్లారు.

నేరడిగొండలో 74 శాతం..

నేరడిగొండ, మే 13 : నేరడిగొండ మండలంలో 36 పోలింగ్ కేంద్రాల్లో 74 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాజురాలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దంపతులు.., చిన్న బుగ్గారంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తాంసిలో 83 శాతం..

తాంసి, మే 13 : తాంసి మండలంలో 83 శాతం పోలింగ్ నమోదైంది. పొన్నారి గ్రామంలో ఓటింగ్ ప్రారంభం కాకముందే పోలింగ్ కేంద్రాల వద్దకు మహిళలు, పురుషులు భారీగా తరలివచ్చారు. తాంసి మండల కేంద్రంలోని 41వ పోలింగ్ స్టేషన్‌లో.., కప్పర్లలోని 33వ పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎంలు మొరాయించాయి.

భీంపూర్‌లో..

నిర్మల్ టౌన్ : ఓటు హక్కును వినియోగించుకున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

తాంసి(భీంపూర్), మే 13 : భీంపూర్ మండలంలో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రవీణ్‌కుమార్ రావత్, ఎస్ఐ ప్రదీప్‌కుమార్ వారి టీమ్‌లతో ప్రతి పోలింగ్ బూత్‌ను పర్యవేక్షించారు. బెల్సరి రాంపూర్, ధనోర పోలింగ్ స్టేషన్లలో మాక్‌పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, అధికారులు వెంటనే బాగు చేయించారు. పిప్పల్‌కోటి, కరంజి లాంటి పెద్ద పంచాయతీలో మధ్యాహ్నం వరకే 60 శాతం పోలింగ్ నమోదైంది. గొల్లఘడ్‌లో 80 శాతం పోలింగ్ నమోదైంది. అందర్‌బంధ్‌లో పోలింగ్‌కు ముందు రోజు రాత్రి విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడు విపుల్ రెడ్డి పాము కాటుకు గురయ్యాడు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

తాంసి(తలమడుగు), మే 13 : మండలంలోని సుంకిడి, రుయ్యాడి పోలింగ్ కేంద్రాలను ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం సందర్శించారు. ఎస్ఐ ధనశ్రీతో మాట్లాడి, పోలింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను పకడ్బందీగా స్ట్రాంగ్

ఎదులాపురం : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

రూమ్‌లకు తరలించాలన్నారు.

ఎన్నికలు బహిష్కరించిన బొజిపేట్..

ఇచ్చోడ, మే 13 : మండలంలోని బొజిపేట గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించారు. బొజిపేట్‌కు రోడ్డు సౌకర్యం, త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఓటు వేయకుండా ఉండిపోయారు. డిప్యూటీ తహసీల్దార్ రామారావు ప్రత్యేక చొరవ తీసుకొని, కలెక్టర్ రాజర్షి షాతో ఫోన్‌లో మాట్లాడారు. అటవీ శాఖ అనుమతుల కోసం డీఎఫ్‌వోతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి గ్రామస్తులు ఓటు వేశారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ టౌన్/నిర్మల్ అర్బన్/నిర్మల్ చైన్‌గేట్, మే 13 : నిర్మల్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో మొత్తం 66 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో రాంనగర్‌లో మోడల్ పోలింగ్ కేంద్రం, ఒక మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సోఫినగర్, బుధవార్‌పేట్, బంగల్‌పేట, జుమ్మేరాత్‌పేట, గాజులపేట కాలనీల్లో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేయగా, మిగతా కేంద్రాల్లో అంత సందడి కనిపించలేదు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఓటర్లు ఒక్కసారిగా తరలివచ్చి పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఇతరులను ఎవరిని లోనికి అనుమతించలేదు. పలు పోలింగ్ కేంద్రాలను నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్లు పర్యవేక్షించారు.

ఓటు వేసిన ప్రముఖులు

నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా గాజులపేటలో.., అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శాస్త్రీనగర్‌లో.., జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి. నిర్మల్ బీఆర్ఎస్ సమన్వయకర్త రాంకిషన్ రెడ్డి మామడ మండలం దిమ్మదుర్తిలో.., బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము దంపతులు బుధవార్‌పేట్‌లో.. ముథోల్ అసెంబ్లీ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యురాలు పడకంటి రమాదేవి కుటుంబ సభ్యులతో కలిసి అందకూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే పట్టణంలోని జడ్పీ కార్యాలయంలో గల పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలోని సదుపాయాలు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వద్దకు వెళ్లి పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలోని 926 పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని వెబ్‌క్యాస్టింగ్ ద్వారా పరిశీలించారు.

నిర్మల్‌కు చేరుకున్న ఈవీఎంలు

నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పోలింగ్ ముగిసిన అనంతరం ప్రత్యేక రూట్ ఆఫీసర్ల సమక్షంలో ఈవీఎంలను పోలింగ్ కేంద్రాల నుంచి పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గల ఈవీఎం స్ట్రాంగ్ రూంలకు తరలించారు. ఈ ప్రక్రియను నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్: క్యూలో నిలబడ్డ ఓటర్లు

ఎస్పీ కార్యాలయం నుంచి.

నిర్మల్‌లోని ఎస్పీ కార్యాలయం నుంచి ఎన్నికల నిర్వహణను ఎస్పీ జానకీ షర్మిల పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించి, పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలింగ్ బందోబస్తు, భద్రతపై ఆదేశాలు, పలు సూచనలు చేశారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ నియోజకవర్గాల్లోని మండలాల్లో సాధారణ, సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలుగా విభజించామని, అందుకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు.

సోన్ మండలంలో..

సోన్, మే 13 : సోన్ మండల కేంద్రంతో పాటు న్యూవెల్మల్, బొప్పారం, సంగంపేట్, కడ్తాల్, కూచన్‌పెల్లి, మాదాపూర్, పాక్‌పట్ల, నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్, అక్కాపూర్, డ్యాంగాంపూర్, నీలాయిపేట్, చిట్యాల్, మేడిపెల్లి గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆయా పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో పాటు ఎస్పీ పరిశీలించారు. నిర్మల్ మండలం తల్వేద గ్రామానికి చెందిన ఈర్ల రాజవ్వ(90) తన కుమారుడు సాయేందర్ సాయంతో ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, మే 13: మండలంలోని పొట్టపెల్లి(కే)లో ఉదయం 11:30 గంటల వరకు ఈవీఎంలు మొరాయించడంతో వాటి స్థానంలో వేరే ఈవీఎంలు అందించి, ఎన్నికల ప్రక్రియ సజజావుగా సాగేలా అధికారులు చర్యలు చేపట్టారు. రాచాపూర్‌లో వీవీప్యాట్ మొరాయించడంతో గంట పాటు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. అధికారులు వీవీప్యాట్‌ను మార్చడంతో గ్రామస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు మండలంలో 75 శాతం పోలింగ్ పూర్తయినట్లు తహసీల్దార్ జానకి తెలిపారు.

ముథోల్‌లో..

భైంసా, మే 13 : భైంసా పట్టణంలోని 130, 136, 138 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఈవీఎంలు మొరా

నార్నూర్ : భీంపూర్‌లో ఓటు వేసిన జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, నాయకులు

యించాయి. 157 బూత్‌లో గంట పాటు మొరాయించింది. శ్రీ సరస్వతీ శిశు మందిర్ పులేనగర్ పాఠశాలలో ఎమ్మెల్యే రామరావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్.., దేగాంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఓటు వేశారు. బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ పార్లమెంట్ ఇన్‌చార్జి విలాస్ గాదేవార్ తన కుటుంబ సభ్యులతో.., ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ ఓటు వేశారు. ఎస్పీ జానకీ షర్మిల, ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, సీఐ రాజారెడ్డి ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాల సరళిని పరిశీలించారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, మే, 13 : మాంజ్రిలో ఈవీఎంలో సాంకేతిక లోపం వల్ల అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. దేగాంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా ఖత్‌గాంలో 96 శాతం పోలింగ్ నమోదైంది.

ఎస్పీ పరిశీలన..

సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన మహాగాంను నిర్మల్ ఎస్పీ జానకీషర్మిల పరిశీలించారు. సిబ్బంది అప్ర

భైంసా : ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్

మత్తంగా ఉండాలని, శాంతిభద్రతల సమస్య తలెత్తితే వెంటనే అందుబాటులో ఉండి సమీప అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఆమె వెంట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

కుంటాల మండలంలో..

కుంటాల, మే 13 : లింబా (కే)లోని ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని డీఆర్డీవో విజయలక్ష్మి సందర్శించి, పోలింగ్ తీరును పరిశీలించారు. ఎంసీసీ ఇన్‌చార్జి రహీం, సిబ్బంది అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ తీరును పరిశీలించారు. ముథోల్ అసెంబ్లీ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యురాలు పడకంటి రమాదేవి కుటుంబ సభ్యులతో కలిసి అందకూర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్ఐ రజనీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహించారు.

ముథోల్‌లో..

ముథోల్, మే 13 : చించాల గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో 35 నిమిషాల పాటు పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ నేతృత్వంలో ముథోల్ సీఐ మల్లేశ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు.

బాసరలో..

బాసర, మే 13 : మండల వ్యాప్తంగా ఉదయం మందకొడిగా సాగిన ఓటింగ్ మధ్యాహ్నానికి పుంజుకుంది. ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తానూర్ మండలంలో..

తానూర్, మే, 13 : మండలంలోని దౌలతాబాద్‌లో ఆర గంట, ఎల్వత్‌లో గంట పాటు ఈవీఎంలు మొరాయించాయి. ఎన్నికల సిబ్బంది వాటిని మార్చి కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేసి పోలింగ్‌ను ప్రారంభించారు.

కుభీర్ మండలంలో..

కుభీర్, మే 13 : కుభీర్, నిగ్వ, పార్డి(బీ), మాలేగాంవ్, పల్సి, పార్డి(బీ),పార్డి(కే), చొండి గ్రామాల్లో ప్రశాంతంగా సిగింది. నిగ్వ గ్రామంలో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్ కొమ్రెవార్ దంపతులు.., పార్డి(బీ)లో ఎంపీపీ తూం లక్ష్మి.., రాంనాయక్ తండాలో జడ్పీటీసీ అల్కాతాయి చౌహాన్, పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నిల అనిల్, పార్టీ మండల మైనార్టీ నాయకుడు. వైస్ఎంపీపీ మోహియొద్దీన్ కుభీర్‌లో ఓటు వేశారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, మే 13 : సీఐ సదారావు ఆధ్వర్యంలో ఖానాపూర్, కడెం,పెంబి, దస్తురాబాద్ మండలాల్లో బందోబస్తును ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు తమ ఓటుహ